# మనం

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, భూపాలపల్లి, ములుగు, జనగాం, మహబూబాబాద్

శనివారం , జూన్ 28 , 2025

పేజీలు - 8


# స్పీడ్ గన్ నిబంధన ఏమైనాట్లు?




వివరాలు 2లో

## కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రోళ్లకల్లు రెవిన్యూ పరిధి గిరిజనులకు అవగాహన కల్పించిన ఎంపీడీఓ మాలోతు. శంకర్ నాయక్... తహసీల్దార్ టి. వెంకటస్వామి...

**పర్వతగిరి జూన్ 27 ( మనం ప్రతినిధి ) :**
పర్వతగిరి మండలం రోలకల్లు రెవిన్యూ గ్రామ పరిధిలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో స్థానిక ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ధర్తీ అబ- జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పై అవగాహన యోజన వందన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్వతగిరి తహశీల్దార్ టీ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొనగా డీటీ డబ్ల్యూ ఓ సౌజన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ.... వరంగల్ జిల్లాలో దర్తి అబ - జన్ జాతీయ ఉత్కర్ష అనే ఈ పథకం కింద మన మండలంలోని రావూరు మరియు రోలకల్లు ఎంపీగా అయినది వచ్చే నెల 15వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు అది మీ అదృష్టంగా భావించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు ఆధార్ కార్డు కులు నివాస ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డు, పోషన్ ,అభియాన్ , ఆయుష్మాన్ , భారత్ , పిఎం మాతృ వందన యోజన టీబి ముక్త భారత్ ,మిషన్ , ఇంద్రధనస్సు , పీఎం జన్ - ధన్ యోజన , స్టాండ్ ఆఫ్ ఇండియా , స్కీమ్ ముద్ర యోజన , యోజన పీఎం విశ్వ కర్మ యోజన ,కిసాన్ క్రెడిట్ కార్డు , పీఎం కిసాన్ ,ఎంజిఎన్ఆర్ జీ ఏ ,తదితర వాటిపై వివరించి అవగాహనా కల్పించారు. తహసిల్దార్ టి వెంకటస్వామి మాట్లాడుతూ ఆధార్ కార్డు లేని వారు తమ పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రంతో తల్లిదండ్రుల ఆధార్ కార్డు ఇద్దరిలో ఒకరు ఆధార్ కార్డు నమోదు కేంద్రానికి వచ్చి నమోదు చేసుకోవాలని వివరించారు. కుల ధ్రువీకరణ పత్రాలు , అవసరము ఉన్న వారు ఏదైనా ఒక ధ్రువీకరణ పత్రంతో పాటు గతంలో మీ కుటుంబ సభ్యులకు ఇచ్చిన కుల ధ్రువీకరణ పత్రము జిరాక్స్ కాపీని జత చేసి కుల ధ్రువీకరణ పత్రము పొందవచ్చని తెలిపారు. నివాస ధ్రువీకరణ పత్రము అవసరం ఉన్నవారు ఆధార్ తదితర అడ్రస్ తో కూడిన పత్రాన్ని జతచేసి నివాస ధ్రువీకరణ పత్రము ఉండవచ్చు అని తెలిపారు. ఐ.సి. డి.ఎస్ సూపర్వైజర్ సరూప రాణి మాట్లాడుతూ... పోశన్, అభియాన్, అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు బాలింత తల్లులకు జీరో నుండి మూడు సంవత్సరాల పిల్లలకు పౌష్టిక హారము అందించడం జరుగుతుందని అలాగే పిల్లల వయసు ఎత్తు బరువు ల గురించి పూర్తిస్థాయిలో వివరించారు, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే పిల్లలు యూనిఫార్మ్ వేసుకొని వెళ్తున్నారని సంతోషంగా వారి ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని తల్లిదండ్రులకు సూచించారు. పైన తెలిపిన అన్ని రకాల కార్యక్రమాల గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్య పౌర సరపరాల శాఖ అధికారి కృష్ణయ్య, పి. హెచ్. సి.మెడికల్ అధికారి ఉదయ్ రాజ్, డి టి సి ఎస్ మధుసూదన్, ఎంపీ ఓ శేషు. వివిధ బ్యాంకు మేనేజర్లు ఏపీవో సుశీల్ కుమార్ ,ఏపిఎం తోట కృష్ణమూర్తి , ఐ సి డి ఏ సూపర్వైజర్ స్వరూప రాణి , ఫారెస్ట్ ఆఫీసర్ పి. రమేష్ ఆధార్ సెంటర్ ప్రతినిధి కే. శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్స్ పద్మ, కోమలత , కల్పన , మహిళా సంఘం లీడర్స్ ఆయాలు, ఆశా వర్కర్లు, ఎస్టీ యువతీ , యువకులు, మహిళలు , రైతులు వివిధ శాఖల ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## నేడు పీవీ నర్సింహారావు జయంతి

- స్వగ్రామంలో జయంతి వేడుకలు
- పివి విజ్ఞాన కేంద్రం పనులు అసంపూర్తి..!

**మనం న్యూస్ జూన్ 24 భీమదేవరపల్లి**
బహుముఖ ప్రజ్ఞాశాలి.. బహుభాషాకోవిదుడు.. దేశ ఆర్థిక సంస్క రణల రూపశిల్పి.. తెలంగాణ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిన మహా మేధావి.. భారత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు జయంతి నేడు. మౌనమునిగా పేరుగాంచిన పీవీ మన దేశానికి ఎనలేని సేవలు అందించారు.ఆయన జయంతి కార్యక్రమాలు గ్రామంలో వారి కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్నారు.పీవీ స్వగ్రా మం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర కాగా, ఆయన తన అమ్మమ్మగారి ఊరైన వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లిలో 1921, జూన్ 28న జన్మించారు. పీవీ తల్లి దండ్రులు సీతారామారావు, రుక్మిణి. వేలేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం మొదలు పెట్టిన ఆయన, హనుమకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెట్రిక్యులేషన్ పూర్తిచేశారు. కళాశాల చదువుకోసం ఉస్మానియా విశ్వవిద్యాల యంలో చేరారు. అక్కడ వందేమాతరం ఆలపించడంతో సహచ రులతోపాటు పీవీని విశ్వవిద్యాలయం నుంచి అప్పటి నిజాం ప్రభుత్వం బహిష్కరించింది.నిజాం ఏలుబడిలోని ఏ ప్రాంతం లోనూ చదివేందుకు వీలు లేదని అప్పటి ప్రభుత్వం నిషేధం విధిం చింది. దీంతో మహారాష్ట్రలోని నాగపూర్లో ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించారు.



బీఎస్సీ, ఎల్ఎల్ బి పూర్తి చేశారు. విద్యార్థి దశ నుంచే నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారు. కొం తకాలం అజ్ఞాతవాసం ఉండి చాందా క్యాంపులో క్రియాశీలకపాత్ర పోషించారు. హైదరాబాద్ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు వద్ద జూని యర్ న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. అనంతరం ఊహి ంచని పరిణామాలు చోటుచేసుకోవడంలో కాంగ్రెస్ లో చేరారు. అంచెలంచెలుగా ఎదిగి అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడయ్యారు.

**పీవీ రాసిన తన ఆత్మకథ:**
పీవీ తన సన్నిహితుడు పాములపర్తి సదాశివరావుతో కలిసి 1944లో కాకతీయ పత్రికను వరంగల్ జిల్లాలో స్థాపించారు. 1946-1955 వరకు వారపత్రికను కొనసాగించారు. ఇందులో గొల్లరామవ్వకథ, నీలిరంగు పట్టుచీర, మంగయ్యజీవితం లాంటి రచనలు అప్పటి సామాజిక జీవనానికి అద్దంపట్టాయి. పీవీ రచించిన ఆర్తగీతికలు కాకతీయ పత్రికలో ప్రచురితమయ్యాయి. పీవీ రాసిన తన ఆత్మకథ 'లోపలిమనిషి'లో భారతదేశ చరిత్ర, హైదరాబాద్ సంస్థానంలోని విశిష్టమైన అంశాలు, జరిగిన పరిణామాల గురించి వివరించారు.

## సిఎస్ రామకృష్ణారావు ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

**పర్వతగిరి, జూన్ 27 ( మనం ప్రతినిధి ):**
వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శుక్రవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నందు ఇటీవల నూతనంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టిన కే.రామకృష్ణ రావు ఐఏఎస్ ను శాలువాతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందే:ఎంపీ రవిచంద్ర డిమాండ్

**కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలి**




**వరంగల్ జిల్లా ప్రతినిధి.జూన్27(మనం న్యూస్)**-బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాకే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కామారెడ్డి బహిరంగ సభలో,ఎన్నికల ప్రచారంలో, మేనిఫెస్టోలో బీసీలకిచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికలు,విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందేనని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. ఇందుకోసం బాధ్యతగల ప్రతిపక్షంగా తమ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని, కాంగ్రెస్ పాలకులు,నాయకత్వంతో మరింత వత్తిడి పెంచుతూనే ఉంటుందన్నారు.ఎంపీ వద్దిరాజు శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, సీనియర్ నాయకులు చిరుమళ్ల రాకేష్, ఉపేంద్రాచారి,కోతి కిశోర్ గౌడ్ లతో కలిసి శుక్రవారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో బీసీలకు అన్ని రంగాలలో తీరని అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు మంత్రిమండలిలో కేవలం మూడంటే మూడు పదవులు మాత్రమే ఇవ్వడం ఏ మాత్రం సమంజసం కాదన్నారు. మున్నూరు కాపు,యాదవ, ముస్లిం, లంబాడీ కుర్మ,చాకలి కులాల వారికి మంత్రివర్గంలో చోటివ్వకపోవడం బాధాకరమని ఎంపీ రవిచంద్ర అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన హయాంలో బీసీలకు సముచిత ప్రాధాన్యతనిచ్చి గౌరవించారని చెప్పారు.అసెంబ్లీ స్పీకర్ గా మధుసూదనాచారి, శాసనమండలి ఛైర్మన్ గా స్వామిగౌడ్, మంత్రులుగా ఈటల రాజేందర్,గంగుల కమలాకర్,జోగు రామన్న,తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, పద్మారావు గౌడ్,తనతో పాటు కేశవరావు,డీ.శ్రీనివాస్,బండా ప్రకాష్ ముదిరాజ్‌లను రాజ్యసభకు పంపి గౌరవించారని పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగర మేయర్లుగా బొంతు రాంమోహన్, విజయలక్ష్మీ తదితరులకు పదవులిచ్చారని ఎంపీ వద్దిరాజు వివరించారు.కేసీఆర్ సుపరిపాలనకు పూర్తి భిన్నంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని,కులగణన సందర్భంగా కూడా బీసీల జనాభాను తక్కువ చేసి చూపారని గుర్తు చేశారు.తమిళనాడు తరహాలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించాలని, ఇందుకోసం కాంగ్రెస్ పాలకులు కేంద్ర ప్రభుత్వంపై మరింత వత్తిడి పెంచాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ సాధించుకునేందుకు ఇదే సరైన సమయమని, ఇందుకు బీసీ కులాల వారందరం మరింత ఐక్యతతో పోరాడుదామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.బీసీలకు 42% రిజర్వేషన్స్ సాధనకు ప్రధాని నరేంద్ర మోడీ వద్దకు వెంటనే అఖిలపక్షాన్ని తీసుకువెళ్లి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టేలా చిత్తశుద్ధితో కృషి చేయాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు.బీసీలకు 42% రిజర్వేషన్స్ కోసం యుపీఏ పక్షాలతో కూడి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీవ్రతరం చేయాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ నాయకత్వంపై ఉందన్నారు.పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు బీసీల పక్షాన బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని ఎంపీ వద్దిరాజు హామీనిచ్చారు.

# ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య విద్య కళాశాలల్లో వసతులు, సౌకర్యాల కల్పనకు ప్రభుత్వానికి నివేదిక

**రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ కాకతీయ మెడికల్ కళాశాల, పిఎంఎస్ఎస్ వై, జిఎంహెచ్, ప్రభుత్వ ఛాతి, క్షయ, ఎంజీఎం, సీకేఎం ఆసుపత్రులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన డాక్టర్ సంగీత సత్యనారాయణ**





**హనుమకొండ/వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్27 (మనం న్యూస్)**-ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు వైద్య విద్య కళాశాలలకు ఎన్ఎంసి నిబంధనల మేరకు సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వానికి నివేదికను సమర్పించనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, తెలంగాణ ప్రభుత్వం నియమించిన కేఎంసి, నర్సంపేట,జనగామ వైద్య కళాశాలల పర్యవేక్షణ కమిటీ ఛైర్పర్సన్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. శుక్రవారం వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద స్నేహ శబరీష్, లతో కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ మోహన్ దాస్, వివిధ విభాగాధిపతులు, హనుమకొండ వరంగల్ జిల్లాల్లోని అనుబంధ ప్రభుత్వ ఆస్పత్రుల సూపరింటెండెంట్లతో ప్రభుత్వ ఆసుపత్రులలో వసతుల కల్పనకు కావలసిన వివిధ అంశాలపై కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ముందుగా కాకతీయ మెడికల్ కళాశాలలో బోధన, బోధనేతర, ల్యాబ్, సిబ్బంది, కావాల్సిన వసతులపై సమీక్షించారు. కేఎంసిలోని హేమటాలజి విభాగాన్ని, వైద్య విద్యార్థినుల వసతి గృహాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి వాటిని గురించిన వివరాలను ప్రిన్సిపల్ రామ్ కుమార్ రెడ్డిని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం కేఎంసి లో ఉన్న ప్రధానమంత్రి స్వస్థ్య సురక్ష యోజన (పిఎంఎస్ఎస్ వై ) ఆసుపత్రిలోని పలు విభాగాలను జిల్లాల కలెక్టర్లు, వైద్యాధికారులతో కలిసి కమిషనర్ సందర్శించి అక్కడున్న వనరులు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిని సందర్శించి ఓపి విభాగం, ఆరోగ్యశ్రీ,లేబర్ రూమ్, నియోనాటల్ వార్డ్‌లను కమిషనర్ సందర్శించి ఆయా వార్డుల వివరాలు, ఓపి సేవలు, రిఫరల్స్, ఫాలో అప్, ప్రసూతి సేవలను గురించి, వైద్యులు సిబ్బంది,తదితర వివరాలను వైద్యాధికారులను కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ సమీపంలోని ప్రభుత్వ ఛాతి,క్షయ వ్యాధుల ఆస్పత్రిని కమిషనర్ సందర్శించి అక్కడికి వస్తున్న పేషంట్స్, అందిస్తున్న ఓపి సేవలను గురించి ఏ విధంగా మెడికల్ వ్యర్థాలను ఎక్కడికి తరలిస్తున్నారు, ఎలా తరలిస్తున్నారనే వివరాలను సంబంధిత వైద్యాధికారులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. వరంగల్ ఎంజీఎంతో పాటు సికేఎం ఆస్పత్రులను సందర్శించి వాటి వివరాలను, సమకూర్చాల్సిన సౌకర్యాలను గురించి వైద్యాధికారులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ విభాగాల్లో వనరుల కొరత, యూజీ మెడికల్ ఎడ్యుకేషన్ ఎన్ఎంసి నిబంధన ప్రకారం ఉండాల్సిన, సమకూర్చాల్సిన సౌకర్యాల గురించి కూలంకషంగా చర్చించారు. కాకతీయ మెడికల్ కళాశాలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు, సౌకర్యాల గురించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు.వరంగల్ ఎంజీఎం, ఆస్పత్రిని ఓపి విభాగాలను సందర్శించి ప్రతి రోజు ఎంతమంది ఓపి సేవలకు వస్తుంటారని, ఓపి నమోదు కోసం ఎన్ని కౌంటర్లను ఏర్పాటు చేశారని కమిషనర్ పర్యవేక్షకులను అడిగి తెలుసుకున్నారు. ఎంజీఎం ఆసుపత్రిలోని ఈ ఔషధీ కేంద్రాన్ని కమిషనర్ పరిశీలించారు. అదేవిధంగా ఎంజీఎం ఆసుపత్రిలో ఓపి సేవల విభాగంలో అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఎంజీఎం ఆస్పత్రుల్లోని నియోనాటల్ వార్డులను, వంట గదిని సందర్శించి అక్కడున్న సౌకర్యాలు, కావలసిన పరికరాలు,డాక్టర్లు,నర్సుల వివరాలు కమిషనర్ వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. సీకేఎం ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి ఓపి విభాగం, ఆరోగ్యశ్రీ, లేబర్ రూమ్, నియోనాటల్ వార్డ్ ల ను కమిషనర్ సందర్శించి ఆయా వార్డుల వివరాలు, ఓపి సేవలు, రిఫరల్స్, ఫాలో అప్, ప్రసూతి సేవలను గురించి, వైద్యులు సిబ్బంది,తదితర వివరాలను వైద్యాధికారులను కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హనుమకొండ వరంగల్ జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, టీజీఎంఐడిసి ఈఈ ప్రసాద్, కేఎంసి ఏడి రమేష్, ప్రసాద్, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వరి,సికేఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షర్మిల, ప్రభుత్వ ఛాతి, క్షయ వ్యాధుల ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ సునీత, ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# వన మహోత్సవానికి సిద్ధం చేయండి: మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

**ఉద్యానవన విభాగ అధికారులతో సమీక్షించిన మేయర్**



**వరంగల్ జిల్లా ప్రతినిధి. జూన్27(మనం న్యూస్):** గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో నిర్వహించే వనమహోత్సవం కార్యక్రమంలో విస్తృతంగా మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు.శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్స్ ఛాంబర్ లో ఉద్యానవనాల విభాగం అధికారులతో వన మహోత్సవంలో మొక్కలను సిద్ధం చేయడంపై సమీక్షించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వచ్చే వనమహోత్సవంలో బల్దియా పరిధిలో 15.50 లక్షల మొక్కలు నాటి లక్ష్యాన్ని సాధించుటకు ఉన్న 12 పలు రకాలైన మొక్కలతోపాటు చామంతి గులాబీ పండ్ల మొక్కలు,హోం స్టేడ్ మొక్కలను కూడా పెంచేలా చర్యలు తీసుకోవాలని, అందుకు కావలసిన టెండర్ ప్రక్రియ త్వరితంగా పూర్తి చేయాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల కార్యక్రమాల అమలులో భాగంగా నియోజక వర్గాలలో పార్కులను గుర్తించాలన్నారు. బల్దియా పరిధిలోని నియోజకవర్గానికి రెండు ప్రాంతాలలో విస్తృతంగా మొక్కలు నాటేందుకు గుర్తించాలన్నారు. అదేవిధంగా నాగమయ్య కుంట ప్రాంతాన్ని ఫెన్సింగ్ చేసి వివిధ రకాల మొక్కలతో అలంకారంగా తీర్చిదిద్దాలన్నారు.ఈ సమావేశంలో ఉద్యానవన అధికారులు రమేష్, లక్ష్మారెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్గనైజ్డ్ క్రైమ్స్ పై దృష్టి పెట్టండి: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్





వరంగల్ జిల్లా ప్రతినిధి.జూన్27(మనం న్యూస్)- ఆర్గనైజ్డ్ క్రైమ్స్ కు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితి వదలొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ టాస్క్ ఫోర్స్ పోలీసులను ఆదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ శుక్రవారం టాస్క్ ఫోర్స్ కార్యాలయాన్ని తొలి సారిగా సందర్శించారు.టాస్క్ ఫోర్స్ కార్యాలయమునకు చేరుకున్న సీపీకి టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సీపీ మొదటగా టాస్క్ ఫోర్స్ కార్యాలయం పరిసరాలను పరిశీలించిన అనంతరం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు టాస్క్ ఫోర్స్ అధికారులు ఎలాంటి విధులు నిర్వహిస్తున్నారు.ఇప్పటికి వరకు ఎలాంటి నేరగాళ్ళను పట్టుకున్నారు మొదలైన వివరాలను పోలీస్ కమిషనర్ ఆరా తీశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వ్యక్తుల సమాచారం కోసం బలమైన ఇన్ఫార్మర్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడంతో పాటు క్షేత్ర స్థాయిలో సమాచారాన్ని సేకరించాలని, టాస్క్ ఫోర్స్ లో క్వాలిటీ వర్క్ కావాలని, నేరానికి సంబందించి మూలాలకు వెళ్ళి నేరస్తులను పట్టుకోవాలని,తప్పుడు చర్యలకు పాల్పడితే టాస్క్ ఫోర్స్ పోలీసులకు పట్టుబడుతామని నేరస్తులకు భయం కలిగిస్తూనే ప్రజలకు టాస్క్ ఫోర్స్ పోలీసులపై నమ్మకం, గౌరవాన్ని పెంపొందించాలని, అలాగే టాస్క్ ఫోర్స్ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే రీతిలో వ్యవహరించవద్దని అలాంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

# షీ టీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు




వరంగల్ జిల్లా ప్రతినిధి.జూన్27(మనం న్యూస్)- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం హనుమకొండలోని సెయింట్ పీటర్స్ ఫార్మసీ కాలేజీలో షీ టీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీ టీమ్ మహిళా ఇన్స్పెక్టర్ సుజాత విద్యార్థినీ విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాలు, షీ టీమ్స్ కార్యకలాపాల గురించి వివరించారు.ఈ సందర్భంగా షీ టీమ్స్ మహిళా సిఐ సుజాత మాట్లాడుతూ, షీ టీమ్స్, సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు ఇంటర్నెట్ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ళ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులకు చెప్పవద్దని కోరారు. ఇతరులు ఆశ చూపినా ఆకర్షితులు కావొద్దని, మెసేజ్లలో వచ్చే బ్లూ లింక్లను అనుసరించి వ్యక్తిగత వివరాలను నమోదు చేయవద్దని సూచించారు. సైబర్ మోసాలపై ఫిర్యాదులకు 1930 టోల్ ఫ్రీ నంబర్కు కాల్ చేయాలన్నారు. వేధింపుల పై సమాచారం కోసం 100 డయలు కాల్ చేయాలి, మహిళల వేధింపులపై షీ టీమ్ కు వరంగల్ షీ టీమ్ ఫోన్నంబర్ 871268 5142కు సమాచారం ఇవ్వవచ్చన్నారు. మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, ఏటీఎం పిన్ నంబర్లు సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దు. వ్యక్తిగత ఫోటోలను డీపీలుగా పెట్టుకోవద్దు. మొబైల్ యాప్లలో వచ్చే అనవసరమైన బ్లూ లింక్లను క్లిక్ చేయవద్దు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపవద్దు, ట్రాఫిక్ రూల్స్ను అతిక్రమించవద్దు. లోన్ యాప్లకు దూరంగా ఉండాలి. పుట్టిన తేదీలు, ఫోన్ నంబర్లను పాస్వర్డుగా పెట్టుకోవద్దు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని సూచించారు. సెయింట్ పీటర్స్ ఫార్మసీ కళాశాల సిబ్బంది, షీ టీమ్స్ సిబ్బంది, ఉపాధ్యాయులు, సుమారు 500 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ ఆడెపు మహేందర్ మృతి

**నివాళులర్పించిన పాత్రికేయులు**

**ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.25వేల తక్షణ సాయం**



వరంగల్/హన్మకొండ జిల్లా ప్రతినిధి జూన్27(మనం న్యూస్) హన్స్ఇండియా ఇంగ్లీష్ పత్రిక వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ (55) గురువారం రాత్రి గుండె పోటుతో మృతి చెందారు. గత 15 సంవత్సరాలుగా హన్స్ ఇండియా దిన పత్రికలో ఉమ్మడి వరంగల్ బ్యూరో చీఫ్ గా కొనసాగుతున్న మహేందర్ తనదైన శైలిలో అనేక పరిశోధనాత్మక కథనాలు రాశారు. హైదరాబాద్, ఖమ్మం జిల్లాల్లో జర్నలిస్ట్గా ఆయన పని చేశారు.కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మహేందర్ మృతి జర్నలిస్టులను శోకసంద్రంలో ముంచింది. ఆడెపు మహేందర్ మృతదేహాన్ని ప్రైవేటు ఆస్పత్రి నుంచి హనుమకొండ పద్మాక్షి గుట్ట సమీపంలోని శివముక్తిధామ్ కు తరలించారు. అక్కడే అంత్యక్రియలు నిర్వహించారు. శివ ముక్తిధామ్ లో ఆయన భౌతికకాయానికి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు, వివిధ జర్నలిస్ట్ సంఘాల నేతలు,బంధుమిత్రులు ఘనంగా నివాళులర్పించారు.మహేందర్ సేవలను కొనియాడారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నుంచి తక్షణమే వారి కుటుంబ సభ్యులకు రూ.25 వేల ఆర్థిక సాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు,కార్యదర్శి బొల్లారం సదయ్య, ఉపాధ్యక్షులు గాకారపు శ్యాం యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ పాడిచెట్టి విష్ణువర్ధన్, ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షులు పిన్నా శివకుమార్, మహేష్,శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు. మహేందర్మృతికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు,రాష్ట్ర హౌసింగ్,వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకట రమణ,రాష్ట్రకార్యవర్గసభ్యులు పి. వేణుమాధవ్, కంకనాల సంతోష్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. పాత్రికేయుడు మహేందర్ మృతికి మంత్రి సీతక్కతోపాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న,కార్పొరేటర్ జన్ను శోభారాణి అనిల్, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ రామకృశ్రీనివాస్ తీవ్రసంతాపం తెలియజేశారు. టీడబ్ల్యూజేఎఫ్ సంతాపం..ఆడెపు మహేందర్ మృతికి వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ తోపాటు హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు,ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.టీడబ్ల్యూజే (ఐజేయూ) ములుగు జిల్లా అధ్యక్షులు ఎండీ.షఫీ హమ్మద్, ఉపాధ్యక్షులు బేతి సతీష్యాదవ్,గంపల శివతో పాటు టీయూడబ్ల్యూజే-హెచ్ (143), టీడబ్ల్యూజేఎఫ్ సంఘాలుతీవ్రసంతాపం ప్రకటించాయి.

# ఎంజీఎం ఆస్పత్రిలో తృటిలో తప్పిన ప్రమాదం





వరంగల్ జిల్లా ప్రతినిధి. జూన్27 (మనం న్యూస్)-వరంగల్ కేంద్రంలోని ఎంజీఎం ఆసుపత్రిలో తృటిలో ఓ భారీ ప్రమాదం తప్పింది. అసూ పత్రిలోని పురుషుల సర్జికల్ వార్డు బిల్డింగ్ పైకప్పు పెచ్చులు ఊడి కింద పడ్డాయి.సమయానికి అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.అయితే ఈ భవనం పూర్తిగా దెబ్బతిన్నదని, గతంలో కూడా పెచ్చులు ఊడి రోగులపై పడగా పలువురు గాయపడ్డారని సిబ్బంది తెలిపారు.ప్రతి ఏటా వర్షాకాలంలో సర్జికల్ వార్డులో ఇలాంటి ప్రమాదాలు జరగడం సాధారణం అయిందని,అధికారులు ఎవరూ బిల్డింగ్ మరమ్మత్తులను పట్టించుకోవడం లేదని రోగులు వాపోతున్నారు అయితే నగరంలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం జరుగుతుండగా ఈ భవనానికి రిపైర్స్ అవసరమా అన్నట్టు యంత్రాంగం వ్యవహరిస్తోందని విమర్శలు వస్తున్నాయి.కాగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన హాస్పిటల్ మానిటరింగ్ సభ్యులు ఎంజీఎం ఆసుపత్రిలో పరిశీలన చేస్తుండగానే ఈ ఘటన జరగడం గమనార్హం. ఎంజీఎం ఆసుపత్రి.. రోజుకు 1,800 మంది ఔటేపేషెంట్లు, 1,200 మంది ఇన్ పేషెంట్లతో ఉత్తర తెలంగాణలోని ఆరు జిల్లాలకు సేవలందిస్తోంది.ఈ ఆసుపత్రి, 1,000 పడకల సామర్థ్యం కలిగి ఉన్నప్పటికీ అంతకు మించి రోగుల రద్దీ భారంతో సౌకర్యాలు, మౌలిక సదుపాయాల కొరతను ఎదుర్కొంటోంది.

# జైళ్ల శాఖ ఆధ్వర్యంలో 20 వేల సీడ్ బాల్స్ పంపిణీ



వరంగల్ జిల్లా ప్రతినిధి.జూన్27 (మనం న్యూస్)- పర్యావరణ పరిరక్షణ చర్యలలోభాగంగా జైళ్ళ శాఖ డీజీ సౌమ్యా మిశ్రా సూచనల మేరకు వరంగల్ జిల్లా మామునూరులోని సెంట్రల్ జైల్ ఖైదీలు 20వేల సీడ్ బాల్స్ తయారు చేసినట్లు సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఖైదీలలో సమాజంపై బాధ్యతాభావం పెంపొందించడంతోపాటు, పర్యావరణ పరిరక్షణలో వారి పాత్రను కల్పించటం ప్రధాన ఉద్దేశం అన్నారు.ప్రజలంతా ఈ సీడ్ బాల్స్ తీసుకొని ఖాళీ ప్రదేశాల్లో విసిరి వేయడం ద్వారా అవి మొక్కలుగా ఎదుగుతాయన్నారు.తద్వారా వాతావరణసమతుల్యతనుపరిరక్షించడంలో భాగస్వాములవుతారన్నారు.

# కపాలిని క్రమంలో అమ్మవారు

**రెండో రోజుకు చేరిన శాకంబరి ఉత్సవాలు**



వరంగల్ జిల్లా ప్రతినిధి.జూన్27(మనం న్యూస్)- వరంగల్ మహానగరం లోని శ్రీ భద్రకాళీ దేవస్థానంలోశాకంభరీ నవరాత్ర మహోత్సవాలు శుక్రవారం రెండో రోజుకు చేరుకున్నాయి. తిథిమండల దేవతా యజనంలో భాగంగా అమ్మవారి షడ్భేరాలలో జ్ఞానశక్తినికాళీ క్రమాన్ని అనుసరించి కపాలినీ మాతగాను క్రియాశక్తిని షోడశీ క్రమాన్ని అనుసరించి భగమాలినీ మాతగాను అలంకరించి పూజారాధనలు జరిపించారు.శుక్రవారం కావడంతో భక్తులు వేలాదిగా అమ్మవారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు. వచ్చిన భక్తులకు ఉదయం,సాయంత్రం పూజానంతరం ప్రసాద వితరణ జరిపించారు.అమ్మవారిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సందర్శించారు.ఆలయ చైర్మన్ డాక్టర్ శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తానుపునూరి వీరన్న,గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి,ఓరుగంటి పూర్ణ చందర్,తొగరు క్రాంతి, బింగి సతీష్,మోతుకూరి మయూరిరామేశ్వ రావు, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగు ఆంజనేయులు,జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ రావు, ఈఓ. శేషుభారతి, ప్రధానార్చకులు భద్రకాళి శేషు పాల్గొని మహా అన్నదానం నిర్వహించారు. శాకంభరి ఉత్సవాల సందర్భంగా సినీ నటులు కొణిదెల నాగబాబు సతీమణి పద్మజ అమ్మవారిని దర్శించుకున్నారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**మనం న్యూస్ రాయపర్తి జూన్ 27:** మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు చినపాక రాంబాబు సోదరి చినపాక రజిని అనారోగ్యంతో మలక్‌పేటలోని యశోద హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటుండగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి హాస్పిటల్‌కి వెళ్లి బాధితురాలని పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతిని కాపాడుకోవాలి

**మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ**



**చెన్నారావుపేట, జూన్ 27, (మనం న్యూస్) :**గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను నేటి తరం విద్యార్థులు, యువత కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చెరువుకొమ్ము తండ లో నిర్వహించిన గిరిజన విద్యార్థుల సాంస్కృతిక సమ్మేళనాన్ని వివిధ శాఖల అధికారులతోనిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో గిరిజన విద్యార్థులు ఎక్కువగా ఉన్న పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నమన్నారు. గిరిజన సంస్కృతి పై నేటి తరానికి అవగాహన ఉండాలన్నారు. గిరిజన అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎంపీడీవో అన్నారు. తాసిల్దార్ మమ్మద్ దిల్వార్. మాట్లాడుతూ. గిరిజనులు అంటే అందరికీ ఎంతో గౌరవం కలుగుతుందని, సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో చరిత్రను కలిగి ఉన్నాయని చెప్పారు. గిరిజన సాక్ష్యం వైద్యం, ఆరోగ్యం (ఆయుష్మాన్ భారత్) ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) విద్య సౌకర్యాలు మొదలైన వాటిని సద్విని చేసుకోవాలన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్



**మరిపెడ,జూన్ 27(మనం న్యూస్):** మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి గ్రామంలో ఉల్లోజు ఉపేందర్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మృతదేహంపై పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ పరామర్శలో మాజీ సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్,పెద్దబోయిన శీను,మోర చిన్న వెంకన్న చిర్రబోయిన విజయ్,బంటు,నరేష్, రాజబాబు,రాచమల్ల,వంశీ. లూనావత్ లక్ష్మణ్, పానుగంటి వివాకర్,అలవాల వెంకన్న,మోర పెద్ద వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అండగా ఉంటాం

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.**

**భూపాలపల్లి ప్రతినిధి జూన్ 27 మనం న్యూస్.** దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అలీం కో సంస్థ ద్వారా అందిస్తున్న దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు,ఇతర ఉపకరణాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో అన్ని రంగాల్లో రాణించేందుకుఅవసరమైన సౌకర్యాలు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దివ్యాన్గులకు అవసరమైన ఉపకరణాలను అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దివ్యాంగుల సంక్షేమానికి అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. మహదేవ్ పూర్ మండలంలో సుమారు 200 మంది దివ్యాంగులను గుర్తించడం జరిగిందని వారిలో మొదటి విడతలో 50 మంది దివ్యాంగులకు వివిధ రకాలైన బ్యాటరీ ట్రై సైకిళ్ళు, సాధారణ ట్రై సైకిళ్ళు, వినికిడి పరికరాలు, చేతి కర్రలు, స్టాండ్ లు వారి వారి వైకల్యాన్ని బట్టి అందిస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం





ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నామని ఇల్లు లేని దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. అతి త్వరలో నూతన పెన్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి ఒకొక్క హామీని నెరవేరుస్తున్నామని తెలిపారు. అనంతరం మహదేవ్ పూర్ మండలానికి చెందిన 89 మంది లబ్ధిదారులకు సుమారు 90 లక్షల రూపాయల విలువగల





కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన డా బి.ఆర్ అంబేద్కర్ చిల్డ్రన్ పార్క్‌ను రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మెన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి లతో కలిసి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, సీడీపిఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.

# కారోబార్ల ముందస్తు అరెస్ట్ బాధాకరం

**-రాష్ట్ర కారోబార్ల యూనియన్ కన్వీనర్ దోమల శ్రీనివాస్**

**మనం న్యూస్: కాటారం: జూన్ 27:**కారోబార్ల ముందస్తు అరెస్టు బాధాకరమని రాష్ట్ర కారోబార్ల యూనియన్ కన్వీనర్ దోమల శ్రీనివాస్ శుక్రవారం అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యునైటెడ్ అసోసియేషన్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆదేశాలులేనప్పటికీ, పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం



బాధాకరమని , తాము ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది కలిగి యడం లేదని,గురువారం అర్ధ రాత్రి అరెస్టులు చేయడం బాధాకరమని అన్నారు. సిఐటియు యూనియన్ వాళ్లు హైదరాబాద్‌లోని కమిషనర్ ముట్టడి కొరకు వెళ్తే..? ముం దస్తు అరెస్టు చేసి, ఇబ్బందులకు గురి చేయ డం సరైంది కాదని ఆయన అన్నారు. పోలీసులు కనీసం మంచినీళ్ళు, భోజనం తమకు అందించకుండా వదిలి పెట్టడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు మెండ మల్లి కార్జున రావు. చిట్యాల శశికుమార్. బోర్లకుంట రవి. ఆత్కూరి రవి. కొండయ్య ఉన్నారు.

# అర్ధాంతరంగా ఇందిరమ్మ మోడల్ ఇల్లు

**- నిధులు లేక? అధికారుల నిర్లక్ష్యమా?**

**మనం న్యూస్ జూన్ 24 భీమదేవరపల్లి:**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో మోడల్ ఇంటినీ నిర్మించి.. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఆదర్శంగా నిలిచేలా పనులు ప్రారంభించినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం పక్కన మోడల్ ఇంటి నిర్మాణం పనులు ప్రారంభించి స్లాబ్ వేశారు. కానీ నెలలు గడుస్తున్నా మిగిలిన పనులు పూర్తి చేయకపోవడంతో అర్ధాంతరంగా నిలిచి పోయిందిఇందుకు కారణం నిధుల లేక.? అధికారుల నిర్లక్ష్యమా? అని వివిధ పనుల నిమిత్తం తహసీల్దార్, ప్రజాపరిషత్ కార్యాలయాలకు వచ్చేవారు చర్చించుకుంటున్నారు



.ఇందిరమ్మ ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించే అధికారులే ఈ మోడల్ ఇంటి నిర్మాణం గురించి పట్టించుకోకపోవడంతో పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పంధించి మోడల్ ఇంటి నిర్మాణం పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలను అధికారులు సక్రమంగా నిర్వహించాలని కోరుతున్నారు.

# స్పీడ్ గన్ నిబంధన ఏమైనాట్లు?

**చట్టం అమలులో మేన మీసాలు లెక్కిస్తున్న జిల్లా అధికారులు, బస్సు యాజమాన్యాల నుంచి ముడుపులు ముట్టినట్లు ఆరోపణలు, చర్చల పేరిట కాలయాపనకు ఒప్పందం కుదిరినట్లు ప్రజల నుండి విమర్శలు, విద్యార్థుల భద్రతపై ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు,**




**మరిపెడ, జూన్ 27 (మనం న్యూస్):**నేటి సమాజం లో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వీట్ గన్ నిబంధన మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా నీరు గారి పోయింది. 50 కిలోమీటర్ల లోపు వేగాన్ని నియంత్రించే స్పీడ్ గన్ ఏర్పాటు చేసుకుంటేనే ఏ వానానికైనా ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వాలనే ప్రభుత్వ ఆదేశాన్ని అమలు చేయడంలో జిల్లా రవాణా శాఖ అధికారులు మీనా మేషాలు లెక్కిస్తున్నట్లు ప్రజల నుండి బహిర్గతంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్కూల్ బస్సుల కు ఈ స్పీడ్ గన్ ఏర్పాటు చేసే విషయంపై కఠినంగా వ్యవహరించాలని, ఆదేశాలు ఆదేశాలున్నా! అధికారులు పట్టించుకోకపోవడం లేదు. పాఠశాలలు ప్రారంభమై 15 రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఈ నిబంధనను అమలు చేయకపోవడంపై జిల్లా ప్రజలకు పలు అనుమానాలు వ్యక్తమవడంలో సందేహం లేదు. జిల్లా వ్యాప్తంగా సుమారు 180 ప్రైవేటు పాఠశాలల బస్సులు ఉన్నాయి. పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే బస్సులకు ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించి నప్పటికి అవి కేవలం నామమాత్రంగానే చూశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం 15బి 20 శాతం బస్సులకు మాత్రమే నామమాత్రపు పరీక్షలు నిర్వహించి మామ అనిపించినట్లు తెలుస్తుంది. వాస్తవానికి స్పీడు గన్ ఏర్పాటు చేసుకుంటేనే ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వాలనే నిబంధన ప్రభుత్వం నుండి కఠినంగా ఉన్నప్పటికీ, అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వెళ్లవెత్తుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పకడ్బందీగా అమలవుతున్న ఈ చట్టాన్ని మహబూబాబాద్ జిల్లాలో అధికారులు ఎందుకు నీరు గారు ఇస్తున్నారనే అనుమానాలు సర్వత్ర వినిపిస్తున్నాయి.స్కూల్ బస్సుల ప్రమాదాలను నిరోధించడానికి ప్రభుత్వం తీసుకున్న ఈ స్పీడ్ గన్ ఏర్పాటు నిర్ణయాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధికారులు తూచా తప్పకుండా పాటిస్తున్నారని తెలుస్తుంది.పాఠశాలల బస్సులకు ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించడానికి ముందే ఆయా వాహనాలకు స్పీడ్ గవర్నర్ అమెరికా తప్పనిసరి అని యజమానులకు కరాకండిగా చెబుతున్నారు. స్పీడ్ గన్‌లు బస్సులకు అమర్చుకోకుంటే ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వకపోగా ఆయా వాహనా లను సీజ్ చేసిన సంఘటనలు అనేక జిల్లాలలో అమలయ్యాయి.పాత వాహనాలకు ఆయా యజమానులు మెకానిక్ వద్ద స్పీడ్ గన్ అమ ర్చుకున్న తర్వాతనే ఫిట్నెస్ పరీక్షలకు రావాలనీ ఇతర జిల్లా అధికారులు తేల్చి చెప్పినట్లు తెలుస్తుంది. మహబూబాబాద్ జిల్లాలో అధికారులు దీనికి భిన్నంగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవ హరిస్తున్నట్లు చట్టాన్ని నీరు గారు చేస్తున్నట్లు ప్రజల నుండి విమర్శలు బైర్గతంగా వినిపిస్తు న్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల బస్సు లను స్పీడ్ గన్ నిబంధన పాటించే విధంగా చూడాలని,పిల్లలను ప్రమాదాల నుండి రక్షించాలని,పిల్లలతల్లిదండ్రులు వేడుకుంటున్నారు

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఎన్నికల హామీలను నెరవేస్తున్నాం..
దివ్యంగులకు ఇందిరమ్మ ఇల్లు..
పేద ప్రజలకు ప్రభుత్వం అండగా వుంటుంది..
రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు..**









**మహాదేవపూర్, జూన్ 27.(మనం న్యూస్):**పేద ప్రజల సంక్షేమమే ద్యేయం గా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర ఐ టి పరిశ్రమలు. శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అలీంకో సంస్థ ద్వారా అందిస్తున్న దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో పాల్గొని దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు, ఇతర ఉపకరణాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో అన్ని రంగాల్లో రాణించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దివ్యాన్గులకు అవసరమైన ఉపకరణాలను అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దివ్యాంగుల సంక్షేమానికి అన్ని విధాల కృషి చేస్తుందన్నారు.మహదేవ్ పూర్ మండలం లో సుమారు 200 మంది దివ్యాంగులను గుర్తించడం జరిగిందని వారిలో మొదటి విడతలో 54 మంది దివ్యాంగులకు వివిధ రకాలైన బ్యాటరీ ట్రై సైకిళ్ళు, సాధారణ ట్రై సైకిళ్ళు, వినికిడి పరికరాలు, చేతి కర్రలు, స్టాండ్ లు వారి వారి వైకల్యాన్ని బట్టి అందిస్తున్నామన్నారుఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నామని శ్రీధర్ బాబు వివరించారు.ఇల్లు లేని దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు.అతి త్వరలో నూతన పెన్షనర్ల కు పెన్షన్లు మంజూ రు చేస్తామని తెలిపారు. నిరుపేదప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు,మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి ఒకొక్క హామీని నెరవేరు స్తున్నామని తెలిపారు.అనంతరం మహదేవ్‌పూర్ మండలానికి చెందిన 89 మంది లబ్ధి దారులకు సుమారు 90 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన డా బి.ఆర్ అంబేద్కర్ చిల్డ్రన్ పార్క్ ను రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మెన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి లతో కలిసి ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, తహసీల్దార్ రామారావు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు,సింగిల్ విండో చైర్మెన్ చల్లా తిరుపతి రెడ్డి.సీడీపిఓ రాధిక, మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్, మాజీ ఎంపీపి రాణిబాయి, నాయకులు విలాస్ రావు, వామన్ రావు. మంగాని అశోక్, కట్కామ్ అశోక్.మాజీ ఎంపీటీసీలు సుధాకర్, దుర్గయ్య.శ్రీనివాస్ రెడ్డి,లేతకారి రాజు, అశ్రార్, పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్స్ రాష్ట్ర స్థాయి క్రీడాలకు ఇద్దరు బాలికల ఎంపిక



**మహాదేవపూర్, జూన్ 27.(మనం న్యూస్ ):**స్పోర్ట్స్ స్కూల్స్ ప్రవేశం కోసం మహాదేవపూర్ మండలం కుదురుపల్లి ప్రాథమిక పాఠశాల కు చెందిన ఇద్దరు బాలికలు రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొనేందుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ తెలిపారు, ఇటీవల జిల్లా కేంద్రం లో జరిగిన స్పోర్ట్స్ పోటీల్లో పాల్గొని కుదురు పల్లి కి చెందిన విద్యార్థినిలు జిముడరహల్య, గోగుల అనుష్క లు ఎంపికైనారు.జులై ఒకటిన నుండి హైదరాబాద్ హకింపేట్ లో స్పోర్ట్స్ స్కూల్స్ పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. మారుమూల గ్రామానికి చెందిన ఇద్దరు బాలికలు రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపిక కావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు సతీష్, సంధ్య, గ్రామస్తులు తదితరులు అభినందించారు.స్పోర్ట్స్ స్కూల్లో అడ్మిషన్ దొరకాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు**



**మహబూబాబాద్ జూన్ 27 (మనం ప్రతినిధి):** జూలై 9 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు కుమ్మరి కుంట్ల నాగన్న పిలుపునిచ్చారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు లేబర్ కోడ్ వాటిని తక్షణమే రద్దు చేయాలని 8 గంటల పని దినాన్ని కాపాడుకోవాలని అంగన్వాడి ఆశ మున్సిపల్ గ్రామపంచాయతీ ఐకెపి వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికులు కష్టజీవులు విద్యార్థులు మేధావులు రైతులు రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వ్యవసాయ మార్కెట్ ను బందు చేయాలని సమ్మె నోటీసును మార్కెట్ సెక్రటరీ గారికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సారయ్య రాములు జనార్ధన్ రవి హేమ వెంకన్న ప్రవీణ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## పీరీల కొట్టాన్ని ప్రారంభించిన కొమ్మాల్ నాయక్



**గూడూర్ 27 (మనం న్యూస్):-** గూడూర్ గ్రామపంచాయతీ పరిధి చంద్రు గూడెంలో శిథిలావస్థలో ఉన్న పీరీల కొట్టానికి మొహరం కమిటీ గ్రామ పెద్దలు వాంకుడోత్ కొమ్మాల నాయకులు కలవగా పునర్నిర్మాణానికి ఆర్థిక సహాయము అందజేసినారు. మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మాల నాయక్ చేసిన ఆర్థిక సహాయంతో పీరీల కొట్టాన్ని పూర్తి చేసినందున ఈరోజు నూతన పీరీల కొట్టాన్ని ప్రారంభోత్సవం చేసినారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి టౌన్ అధ్యక్షుడు రాస మల్ల యాకయ్య జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్ ఎండి అంకుష్ అమరరాజు సాంబయ్య ఓట్ల సంపత్ గార్లపాటి నరసయ్య ఓట్ల సురేష్ ఓట్ల నవీన్ గార్లపాటి ఉపేందర్ సలీం పాషా మండల కాంగ్రెస్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తాం: మంత్రి శ్రీధర్ బాబు



**కాటారం: మనం న్యూస్: జూలై 27:** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం అన్నారు. కాటారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీని ప్రారంభించి, సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల ప్రాథమిక పాఠశాలలకు సిఎస్ ఆర్ నిధుల ద్వారా విద్యార్థుల కోసం 600 డ్యూయల్ డెస్క్ బెంచీలు పంపిణీ చేశారు. పాఠశాలలకు కావలసిన అవసరాలు గురించి మంత్రి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తయారు చేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా రెండు జతల బట్టలు, పుస్తకాలు, అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచేందుకు మొట్టమొదటి సారిగా కాటారం మండలం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను, ఉపాధ్యాయులను సంక్రాంతి, దసరా సెలవుల్లో హైదరాబాద్, ఢిల్లీ లాంటి నగరాలకు తీసుకువెళ్ళే కార్యక్రమం చేపడతామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలను తలదన్నేలా విద్యార్థులు విద్యను అభ్యసించాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇంగ్లీషులో మాట్లాడాలని చక్కగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. జిల్లా, మండల స్థాయి విద్యా శాఖ అధికారులు ప్రతి పాఠశాలను పరిశీలించాలని ఆదేశించారు. పాఠశాలలకు కావలసిన సౌకర్యాలు, అవసరాలు గురించి తెలుసుకొని నివేదికలు అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అధునాతంగా తీర్చి దిద్దడానికి సహకరించాలని ఆదేశించారు. కాటారాం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల అధ్యాపకులు కోరిన విధంగా ప్రహరీ గోడ పునర్నిర్మాణం, సైన్స్ ల్యాబ్ కెమికల్స్ ను అందిస్తామని అన్నారు. లైబ్రరీ లో పుస్తకాలు, బెంచీలు, కంప్యూటర్ లను సమకురుస్తామని మంత్రి తెలిపారు. హై స్కూల్ లలో కూడా డ్యూయల్ డెస్క్ బెంచీలు అందించడానికి విద్యాశాఖ అధికారులు నివేదిక ఇవ్వాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునురి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, టిపిసిసి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఆంమ్గోత్ సుగుణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్నారెడ్డి, మండల అధికార ప్రతినిధి కొట్టే శ్రీహరి, ఓబీసీ మండలాధ్యక్షుడు కొట్టే ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ మంథని డివిజన్ అధ్యక్షులు అజ్మీర రఘురాం నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, ప్రధానోపాధ్యాయుడు హెచ్ .సమ్మయ్య, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**చెన్నారావుపేట, జూన్ 27 ( మనం న్యూస్) :** చెన్నారావుపేట మండలం ఉమ్మడి ఎల్లాయిగూడెం గ్రామంలోని పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్గా పనిచేసిన పానుగంటి కుమారస్వామి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాడు. ఈ మేరకు బాధిత కుంటుంబానికి మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 50 కేజీల బియ్యాన్ని శుక్రవారం అందించారు.. ఈ కార్యక్రమం లో మాజీ వార్డ్ సభ్యుడు మంచాల సారయ్య, మాజీ విద్యా కమిటి చైర్మన్ మగ్గిడి సాంబయ్య, పానుగంటి ప్రభాకర్, పుటికల రాకేష్, అరుకాల భరత్, రూపిక సుమన్, రూపిక ప్రిన్స్ బాబు, తదితరులు పాల్గొన్నారు..

# సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఉపసభాపతి

**విద్యార్థులందరికీ సరస్వతి అనుగ్రహం కలగాలి ఉన్నతి చదువులు చదివి జీవితంలో స్థిరపడాలి కుటుంబ సభ్యులను మత్తు నుంచి దూరం చేయాలి,**

**డోర్నకల్ శాసనసభ్యులు శాసనసభ ఉపసభాపతి డాక్టర్ రామచంద్ర నాయక్,**





**కురవి జూన్ 27 ( మనం న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం కొత్తూరు సి పాఠశాల విద్యార్థులందరికీ సరస్వతి అనుగ్రహం కలగాలని డోర్నకల్ శాసనసభ్యులు శాసనసభ ఉపసభాపతి డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. శుక్రవారం సిరోలు మండలంలోని కొత్తూరు సి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మాత జ్ఞాన సరస్వతి విగ్రహం నెలకొల్పడం చాలా ఆనందదాయకమని ఆయన అన్నారు. విగ్రహ దాత దయ్యాల నాగేశ్వర గౌడ్ ను ఆయన అభినందించారు. సరస్వతి అంటే చదువుల తల్లి ఆ తల్లి అనుగ్రహం ఈ విద్యార్థులందరిపై ఉండాలని వారికి మాత ఆశీస్సులు కలగాలని ఆయన అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు చదువుకున్న పాఠశాలకు విద్య నేర్పిన గురువులకు పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకు రావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. దాతలు సెలబ్రిటీలకు సన్మానాలు చేసే బదులు వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు పెన్నులు నోటుబుక్కులు ఇతరత్రా విద్యకు సంబంధించిన సామాగ్రిని బహూకరించాలని ఆయన సూచించారు. నేను అయితే సన్మానాలకు దూరంగా ఉంటా నాకు అలాంటివి చేయవద్దు విద్యార్థులకు ఉపయోగపడేటివి ఇస్తే సంతోషిస్తా అని అన్నారు. జిల్లా సీనియర్ నాయకులు బండి లక్ష్మారెడ్డి అయ్యగారిపల్లిలోని పాఠశాల విద్యార్థులకు 9000 రూపాయల విలువగల పుస్తకాలను పెన్నులను బహుకరించినట్లు పేపర్లో వస్తే చూశానని ఆయన అన్నారు. ఇలాంటివి చేస్తే చాలా సంతోషదాయకంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి. కురవి మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం. కాలం రవీందర్ రెడ్డి. బండి శ్రీనివాస్. టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్. కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు. జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి. మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ యాకుపాషా. లచ్చిరాం నాయక్. దాత దయ్యాల నాగేశ్వర్. మలిశెట్టి సత్యనారాయణ. వీరిశెట్టి ఉపేందర్. ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎంజేఏ ద్వితీయ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయండి

**జిల్లా అధ్యక్షులు చంద శ్రీనివాస్**



**మహబూబాబాద్ జూన్ 27 (మనం ప్రతినిధి)** ఈనెల 29న,నెల్లికుదురు మండల కేంద్రంలో జరిగే తెలంగాణ మాల జర్నలిస్టుల అసోసియేషన్ ద్వితీయ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చంద శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్ ఆండ్ బి గెస్ట్ హౌస్ లోనే జరిగిన ఆ సంఘ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... నెల్లికుదురు మండల కేంద్రంలో నిర్వహించే ద్వితీయ వార్షికోత్సవానికి జిల్లాలోని వివిధ మీడియా సంస్థలలో పనిచేస్తున్న మాల జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. విధి నిర్వహణలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను వారు తీవ్రంగా ఖండించారు. ప్రతి వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, జర్నలిస్టు పిల్లలకు 100 శాంతం ఉచిత విద్య కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పని చేస్తున్న గ్రామీణ ప్రాంత దళిత జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు తప్పకుండా ఇవ్వాలని కోరారు. త్వరలో ఈ విషయంపై ఎమ్మెల్యేలను కలిసి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహదేవ్, సంఘం గౌర అధ్యక్షులు బొడ్డు అశోక్, ఉపాధ్యక్షులు బండ రాజ్ కుమార్, ప్రచార కార్యదర్శి కొప్పుల శ్రీనివాస్, కమిటీ సభ్యులు యనమల్ల కిరణ్, సంఘ నాయకులు గండమల రోశయ్య, కమటం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి స్థల పరిశీలిన చేసిన ఎమ్మెల్యే దొంతి



**ఖానాపురం జూన్ 27 (మనం న్యూస్ ) :** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్థల పరిశీలన చేశారు. ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో అధునాతనమైన హంగులతో విశాలవంతమైన వాతావరణంలో 30 ఎకరాలలో 200 కోట్ల రూపాయలతో నిర్మించబోయే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. నర్సంపేట నియోజకవర్గానికి రూ 200 కోట్ల నిధులతో ఆధునిక సదుపాయాలతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలును రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు సాధించడంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషి ఫలించడం పలువురు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం విద్యారంగ అభివృద్ధిలో ఇది కీలక మైలురాయని,మన నియోజకవర్గ పిల్లలు ఇక మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశం పొందారన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి, ముఖ్యంగా మన నియోజకవర్గానికి రావడం గర్వంగా ఉందన్నారు. ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి నర్సంపేట నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియశారు. ఈ పాఠశాల ద్వారా గ్రామీణ విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్యను సులభంగా పొందగలగడం విశేషమ న్నారు. ఇది మన నియోజకవర్గ భవిష్యత్ తరాల విద్యాభివృద్ధికి బలమైన పునాది కానుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు కాగానే పోరాటం ఆగదు

**ముదిరాజులను బీసీ.డి నుండి ఏ మార్పించడమే లక్ష్యం**
**శాసన మండలి డిప్యూటీ స్పీకర్,ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండా ప్రకాష్**
**దుగ్గొండి మండలంలో ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం**



**దుగ్గొండి.జూన్ 27( మనం న్యూస్):-** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు ఏ ఎన్నికలైనా ముదిరాజ్ కులస్తులు ప్రజా ప్రతినిధులుగా పై చేయి సాధించాలని తెలంగాణ శాసన మండలి డిప్యూటీ స్పీకర్,ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండా ప్రకాష్ రాష్ట్ర ముదిరాజ్ కులస్తులుపిలుపునిచ్చారు.తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం దుగ్గొండి మండలంలోని గిర్నిబావి గ్రామాల్లో గల వందన గార్డెన్ లో ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు,నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథులుగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు,శాసన మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన మండలి డిప్యూటీ స్పీకర్ బండా ప్రకాష్ మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా ముదిరాజ్ కులస్తులను బీసీ.డీ నుండి బీసీ.ఏ లోకి మార్చడం కోసం అనేక ప్రయత్నాలు జరిగాయని ఆనాటి దిగంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రత్యేక జీవో ద్వారా అమల్లోకి తీసుకచ్చామని ఐనప్పటికీ హైకోర్టులో వేసిన పిటిషన్ ద్వారా సాధించుకోలేకపోయామని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలు కాగానే ముదిరాజ్ కులస్తుల రిజర్వేషన్ కోసం పోరాటం మరోసారి కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.గతంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సకల జనుల సర్వేతో పాటు ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇంటింటికి కులగణన సర్వేలో కూడా ముదిరాజ్ జాతి అత్యున్నత స్థాయిలో ఉన్నదని సర్వేలు చెప్పుతున్నాయని బండ ప్రకాష్ వివరించారు.రాష్ట్రంలో ముదిరాజ్ కులస్తులు పటిష్టంగా ఉన్న ప్రజా ప్రతినిధులుగా ప్రాతినిధ్యం లేని పరిస్థితి నెలకొన్నదని రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో ఉన్న ముదిరాజ్ బిడ్డలు ఏకమైతే అన్ని పంచాయితీలు మనవే అని స్పష్టం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ ల సంఖ్యను పెంచుకోవడానికి ఏపార్టీ ఐనా ఐక్యతతో సీట్లు సాధించుకోవాలని తెలిపారు.రాజకీయ పార్టీలు సీట్లు ఇవ్వకున్న ముదిరాజ్ జెండాతో ప్రజా ప్రతినిధులుగా గెలువాలే అని శాసన మండలి డిప్యూటీ స్పీకర్ బండా ప్రకాష్ పిలుపునిచ్చారు. సర్పంచులు,జెడ్పీటీసీలు,ఎంపీటీసీ కోసం గెలిపించుకోవడం కోసం ప్రధాన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలతో పాటు అన్ని రాజకీయ పార్టీల నుండి సీట్లు సాధించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ ప్రకారం మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఎక్కువగా ఉన్నాయని ఈ నేపథ్యంలో ఆకాశాలను కల్పించుకోవాలని సూచించారు.పట్టణాలలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ముదిరాజ్ బిడ్డలు పోటీచేయాలన్నారు.గతంలో 150 మత్స్య శాఖ సొసైటీలు ఉంటే తెలంగాణ వచ్చాక 6 వేల సొసైటీలను తీసుకువచ్చామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముదిరాజ్ కులస్తుల రిజర్వేషన్ అమలు కోసం ప్రధాన, ప్రతిపక్ష పార్టీలలో ఉన్న ముదిరాజ్ ప్రజా ప్రతినిధులతో హైదారాబాద్‌లో సమావేశం పెట్టబోతున్నట్లు తేల్చిచెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు చేయాలన్న ఒక్క పిలుపుతో రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ కులస్తులు ముందుకొస్తున్నారని ఇదే తరహాలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ కులస్తుల ఐక్యతచాటాలని శాసన మండలి డిప్యూటీ స్పీకర్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ తెలియజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ మాట్లాడుతూ ఐక్యతతో ఉంటే అన్ని హక్కులకు సాధించుకోవచ్చని తెలిపారు. కులబలం ఉంటేనే రాజకీయ పార్టీల్లో సీట్లు సాదించుకోవచ్చని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఎన్నారై సెల్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ ముదిరాజ్ రాష్ట్ర ముదిరాజ్ కులస్తులు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో 13 వేల గ్రామ పంచాయితీ ఉంటే ముదిరాజ్ కులస్తులు ముదిరాజ్ సొసైటీలతో పటిష్టంగా ఉన్నారన్నారు.తెలంగాణలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్న ముదిరాజ్ కులస్తులు కీలకమని పేర్కొన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా ఆ ఎన్నికల్లో కులబలం ఉంటేనే రాజకీయ పార్టీల్లో సీట్లు లభిస్తాయి.సీట్లు సాధించి ప్రజా ప్రతినిధులుగా ఎదగచ్చని తెలిపారు.సామాజికంగా,ఆర్థికంగా ఎదగాలన్న సమిష్టిగా ఉండాలి.గత వైఎస్ఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ముదిరాజ్ లకు బీసీ డి నుండి బీసీ ఏ కు మార్చాలని ప్రత్యేక జీఓను ప్రస్తుత శాసన మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ తెప్పించారు.నేడు ఆయన వెంటే ఉంటూ హక్కులను సాధించుకోవాలని ముదిరాజ్ కులస్తులు వివరించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు, వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొనెల రవీందర్, వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గోనెల పద్మ, జిల్లా మత్స్య శాఖ ప్రమోటర్ సోమయ్య, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు బుస మల్లేశం జిల్లా గౌరవాధ్యక్షుడు జిలుకల కొమ్మాలు, నీరటి సదానందం, గుంటిక సోమయ్య పోలు అమర్ చందు,గుండా రాకేష్,ముద్రపోయిన సుధాకర్, భీమ్ రాజ్, దుగ్గొండి మండల అధ్యక్షుడు పల్లె రమేష్, నూనె నర్సయ్య హంస విజయరామ రాజు ముద్రబోయిన వెంకన్న రావుల రాజు తోట సాంబయ్య పిట్టల భాస్కర్ అన్నబోయిన లింగయ్య పంబాల కోటి కెవ్వ శివకాశి బోనాల భరత్, జిల్లా పరిధిలోని మాజీ జెడ్పిటిసిలు ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి..



**మనం న్యూస్: కాటారం: జూన్ 27:**కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోనీ బొప్పారం సబ్ సెంటర్ పరిధిలోగల మద్రిపల్లి గ్రామంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం. మౌనిక ఆదేశాల మేరకు శుక్రవారం ఉచిత వైద్యఆరోగ్య శిబిరం నిర్వహించారు. వర్షాకాలం కావడంతో గ్రామంలోని ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్ష లు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, చికెన్ గునియా, కలరా లాంటి వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రతి ఇంటింటికి తిరిగి డ్రైడేల ప్రాముఖ్యత గురించి తెలియజేసి గ్రామంలో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడు ఎలాంటి వ్యాధులు దరి చేరవనీ, కాబట్టి ప్రజలు సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. జ్వరము అని తెలియగానే ఆరోగ్య కార్యకర్తలు గాని ఆశా కార్యకర్తలు గాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గాని సంప్రదించాలని, జ్వరానికి సంబంధించిన అన్ని రక్త పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిగా ఉచితంగా చేయబడతాయని, కాబట్టి ఈ సేవలు వినియోగించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ తిరుపతి రెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారి ఎ స్వామి హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు,టీ సమ్మయ్య ,ఏ.ఎన్.ఎం. ఎం సుజాత గ్రామపంచాయతీ కార్యదర్శి శంకర్ , వైద్య సిబ్బంది వెంకన్న, ఆశా కార్యకర్త సరిత గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## వేలేరు లో గ్రోమోర్ కేంద్రం ప్రారంభం..

**రైతులకు మెరుగైన సేవలందించాలి....ఏ ఓ కవిత...**



**వేలేరు, జూన్ 27బీ మనం న్యూస్ :** గ్రోవెమోర్' కేంద్రం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని వేలేరు మండల వ్యవసాయాధికారి కవిత సూచించారు. వేలేరు మండల కేంద్రంలో శుక్రవారం నూతన గ్రోమోర్ కేంద్రాన్ని ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. ఆనంతరం గ్రోమోర్ కేంద్రం సేవలను రైతులు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. రైతులకు గ్రోమోర్ కంపెనీ ద్వారా నాణ్యమైన ఎరువులను, విత్తనాలను అందిస్తామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. వేలేరు మండల ప్రజలకు గ్రోమోర్ కేంద్రం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఏఈఓ రాజశేఖర్,గ్రోమోర్ కంపెనీ ఏరియా మేనేజర్ శరత్ బాబు,ధర్మసాగర్ కేంద్రం మేనేజర్ రాజిరెడ్డి,వేలేరు మేనేజర్ రజనీ కుమార్,మాజీ సర్పంచ్ మాధవరెడ్డి,జుర్రు సంపత్ గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు

## మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ వెబ్ సైట్ ప్రారంభం....

**రాష్ట్ర నాయకులతో నారగాని రమేష్ కు ఘన సన్మానం**



**పరకాల జూన్ 27 మనం న్యూస్:** తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ వెబ్ సైట్ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ మీసేవ ఆపరేటర్ అసోసియేషన్ (టిఎంజిఓ) రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల జీవన్ ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త కిరణ్ కుమార్ హాజరయ్యారు. త్వరలో ముఖ్యమంత్రితో రాష్ట్రవ్యాప్తంగా మీసేవ ఆపరేటర్ల సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ప్రతి ఒక్క ఆపరేటర్ ఈ సమావేశానికి హాజరుకావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర మీ సేవ లావాదేవీలు 20 కోట్లు పూర్తి చేసుకున్నందుకు మీసేవ ఆపరేటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మీసేవ కేంద్ర ఆపరేటర్ల హన్మకొండ జిల్లా అధ్యక్షుడు నారగాని రమేష్ ను రాష్ట్ర నాయకులు ఘనంగా సన్మానించారు. తెలంగాణ మీసేవ ఆపరేటర్ అసోసియేషన్ సభ్యత్వాలు తీసుకోవాలని హానుమకొండ జిల్లా అధ్యక్షుడు నారగాని రమేష్ ను కోరారు.

## వర్తక, వ్యాపారస్థులు తప్పనిసరిగా వ్యాపార లైసెన్స్ తీసుకోవాలి...

**మున్సిపల్ కమిషనర్ సుష్మ...**



**పరకాల జూన్ 27 మనం న్యూస్:** పరకాల పుర పాలక సంఘం పరిధిలో ఉన్న వర్తక వ్యాపారస్తులు వ్యాపార లైసెన్సు తీసుకోవాలని పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ తెలియజేశారు. శుక్రవారం పురపాలక సంఘ కార్యాలయం నందు వర్తక వ్యాపారస్తులతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ప్రతి వర్తక వ్యాపారం చేసే ఆయా షాపుల యజమానులు తప్పని సరిగా వ్యాపార లైసెన్సులు తీసువాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గెజిట్ నిబందనల ప్రకారం వివిద వ్యాపారాలకు అనుగుణంగా వ్యాపార సముదాయ కొలతలను బట్టి ఫీజు ఆన్లైన్‌లో చెల్లించవలసి ఉంటుందని గత సంవత్సరం బకాయిలు కూడా చెల్లించాలని వ్యాపార లైసెన్సు తప్పనిసరి పొందాలని లేనియెడ లో మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సుష్మ వర్తక వ్యాపారస్తులకు తెలియజేశారు.

# పల్లెలో ఇందిరమ్మ ఇళ్ల సంబరాలు



చెన్నారావుపేట, జూన్ 27 (మనం న్యూస్): పల్లెల్లో ఇందిరమ్మ ఇండ్ల సంబరాలు కొనసాగుతున్నాయని సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి ఆవుల రాములు అన్నారు. ఈ మేరకు మండలంలోని కోనాపురం గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్లకు శుక్రవారం ముగ్గుపోసి భూమి పూజ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మండల నరసింహా రాములు, ఉప్పునూతల లింగమూర్తిచారి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాలనాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు

# నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంకు హాజరైన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



ఇనుగుర్తి జూన్ 27(మనం న్యూస్): ఇనుగుర్తి మండల కేంద్రం లోని రోజు బీఆర్ఎస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ మల్లేపాక రమేష్ –ఉపేంద్ర కుమార్తె రశ్మిత నూతన వస్త్రాలను అలంకరణ కార్యక్రమంలో మహబూబాబాద్మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పాల్గొని ఆశీర్వదించారు. కార్యక్రమం లో పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమళ్ళ చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, మాజీ ఎంపిటిసి పింగిలి శ్రీను, గాడుదుల రాజన్న, దార్ల భాస్కర్, గోపందాస్ కృష్ణ, మోటమారి యాకసాయిలు పాల్గొన్నారు.

# ఉద్యోగ మేళా ప్రారంభించిన ఎమ్మెల్యే..

**విద్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి**
**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 27 (మనం న్యూస్): హనుమకొండ ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాలలో నిర్వహిం చిన ఉద్యోగ మేళాను శుక్రవారం రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఉద్యోగ మేళాలు యువత కు అవకాశాలు కల్పించడంలో ఉపయోగపడతాయనితెలియజేశన కార్యక్రమానికి ముందుగా కళాశాలలో ఆఫీస్ అసిస్టన్షిప్ ( పంపిన) కోర్సుకోసం దాతల సహాయంతో ఏర్పాటుచేసిన కంప్యూటర్ల్యాబ్ను ప్రారంభించారు. ల్యాబ్ ద్వారా విద్యార్థులకు కంప్యూటర్ నైపుణ్యాలు అభివృద్ధి చెందే అవకాశముంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, విద్య అనేది వ్యక్తి త్వ వికాసానికి బేస్ అని అన్నారు. విద్యతోపాటు మంచి లక్షణాలు, క్రమశిక్షణ, నైతికత వంటివి యువతలో ఉండాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలు సాధించడంలో నిరంతరం శ్రమించాలన్నారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నేతృత్వంలోపలు సంస్కరణలు చేపడుతోందని తెలిపారు. ప్రతి అసెంబ్లీనియోజకవర్గంలో యంగ్ ఇండియ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, రాష్ట్రవ్యాప్తంగా 570 కొత్త ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు, విద్యా బడ్జెట్ను 7% నుండి 15% వరకు పెంపు. వసతి విద్యార్థుల నిత్యావసరాలు, ఆరోగ్య భద్రత కోసం ప్రభు త్వంఈ చర్యలు తీసుకుందని అన్నారు. ప్రభుత్వ వసతి గురుకుల పాఠశాలల్లో డైట్ ఛార్జ్ను 40%, కాస్మొటిక్ ఛార్జ్ను 200 % పెంచా మని తెలిపారు. ప్రతి వసతి గృహానికి నేరుగా నిధులు చేరే విధంగా గ్రీన్ చానల్ ద్వారా నిధుల పంపిణీ జరిగిందని గుర్తు చేశారు. తానుకూడా ప్రభుత్వకళాశాలలో ఉన్నతవిద్యను అభ్యసించానని, ఈ కళాశాల అభివృద్ధికి స్థానికశాసనసభ్యుడిగా నా వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో నీటి ఎద్దడి ఉందని ఎమ్మెల్యే దృష్టి తీసుకురాగా త్వరగతినా నివేదికలు తయారు చేసి ఇస్తే నిధులు మంజూరు చేసి నీటిఎద్దడి లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు తోట పవన్, హనుమకొండలోని డిఐఈఓ గోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, ఆర్డిఎస్డి ఈ పర్య వేక్షకులు చందర్, కో ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, డి ఐ ఈ ఓ వరంగల్ ఇంచార్జ్ మాధవరావు, ప్రిన్సిపాల్లు సంపత్ కుమార్, రాజిరెడ్డి, శరత్బాబు, భగవత్గీత శ్రీనివాస్రెడ్డి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల ఆత్మగౌరవ సభను జయప్రదం చేద్దాం

**ఆబోతు రాజు యాదవ్, బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు , గొల్ల కురుమ యూత్ రాష్ట్ర అధ్యక్షులు**
**యాదవులకు మంత్రివర్గంలో వెంటనే స్థానం కల్పించాలి.**
**యాదవుల జన దామాషా ప్రకారం నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలి.**
**రెండో దశ గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలి**
**యాదవ కార్పొరేషన్ కు 10వేల కోట్ల రూపాయలు కేటాయించాలి**



దుగ్గొండి జూన్ 28 (మనం న్యూస్):-దేశంలో, రాష్ట్రంలో ఎంతో గొప్ప చరిత్ర, సంస్కృతి కలిగి వున్న యాదవులకు మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడం అత్యంత దుర్మార్గమని బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షుడు, గొల్ల కురుమ యూత్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ అన్నారు. శుక్రవారం రోజున దుగ్గొండి మండల కేంద్రంలో యాదవుల ఆత్మగౌరవ సభ పోస్టర్ను యాదవ దుగ్గొండి మండల బాధ్యులు నియోజకవర్గ నాయకులు తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో మండల యాదవ సంఘం నాయకుల తో కలిసి ఆవిష్కరించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల పాలన, కుటుంబ పాలన చేస్తున్నారని ఆయన విమర్శించారు. కామరెడ్డి బిసి డిక్లరేషన్లో భాగంగా బీసీలకు ముఖ్యంగా యాదవులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. స్థానిక సంస్థల్లో 42% బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో యాదవులకు మంత్రి పదవితో పాటు ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, కార్పొరేషన్ చైర్మన్లుగా అనేక అవకాశాలు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యాదవులతోపాటు గతంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన మున్నూరు కాపు సామాజిక వర్గంతోపాటు ఎంబీసీలకు కూడా మంత్రివర్గంలో చోటు కల్పించాలని ఆబోతు రాజు యాదవ్ డిమాండ్ చేశారు. మరోవైపు ఈనెల 30న హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర జరగబోయే యాదవుల ఆత్మగౌరవ సభను పార్టీలు, సంఘాలకు అతీతంగా జయప్రదం చేయాలని యాదవ సంఘం దుగ్గొండి మండల బాధ్యులు, బిసి పవర్ మండల అధ్యక్షులు తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో 53% ఓట్లేసి అండగా నిలబడిన యాదవులకు కాంగ్రెస్ పార్టీ సరియైన ప్రాతినిధ్యం కల్పించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచన చేసి యాదవులకు మంత్రి పదవితో పాటు నామినేటెడ్ పోస్టులు, పార్టీ పదవుల్లోనూ సముచిత ప్రాధాన్యత కల్పించాలని ఆయన కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలు నమ్మి ఓట్లేసిన యాదవులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని నర్సంపేట మండల యాదవ సంఘం కన్వీనర్, బీసీ పవర్ మండల అధ్యక్షులు బూసరాజు యాదవ్ ఆరోపించారు. తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి లబ్ధిదారుల ఖాతాల్లో రెండు లక్షల రూపాయలు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయంగా తమకు రావలసిన వాటా ఇవ్వకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి యాదవులు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా యాదవుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వైఖరిని మార్చుకోవాలని మరోవైపు రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలు యాదవుల డిమాండ్స్ పై స్పందించకపోతే కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీని కలిసి తమ ఆందోళనను వ్యక్తం చేస్తామని అన్నారు. ఈనెల 30న హైదరాబాది ఇందిరాపార్క్ ధర్నా చౌక్ దగ్గర తలపెట్టిన యాదవుల ఆత్మగౌరవ సభను పార్టీలు సంఘాలకు అతీతంగా దిగ్విజయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పవర్ రాష్ట్ర అధికార ప్రతినిధి మచిక రాజుగౌడ్, బీసీ పవర్ నియోజకవర్గ నాయకులు చేరాల గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో మెరుగైన వైద్య సేవలు..

**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే మా దంపతుల లక్ష్యం...**
**డాక్టర్ పృథ్వీరాజ్. డాక్టర్ రాహుల్య రెడ్డి..**

పరకాల జూన్ 27 మనం న్యూస్: పరకాల పట్టణ కేంద్రంలోని ఉమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే మా దంపతుల ఏకైక లక్ష్యం అని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ పృథ్వీ రాజ్ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ రాహుల్యా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కావడం దోమల వలన సీజనల్ వ్యాధుల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాచుకొని గోరువెచ్చని నీరు మాత్రమే తాగాలని ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని తగు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా ఎలాంటి అనారోగ్యంతో వచ్చిన ఉమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లాలో ఉండే కార్పొరేట్ వైద్య సేవలు దీటుగా మన పరకాల ఉమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. ఉమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. హాస్పిటల్ లో ప్రతి మంగళవారం 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు షుగర్ పరీక్షలు ఉచితంగా చేయ



డం జరుగుతుందని ఓపి ఉచితంగా చూడడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా. డాక్టర్ రాహుల్యా రెడ్డి. గర్భిణీ స్త్రీలకు మంగళవారం ఉచితంగా ఓపీలు చూడడం జరుగుతుందని ఈ సువర్ణ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేస్తాం..!

**-గ్రామాలలో కాంగ్రెస్ పార్టీని తిరస్కరిస్తున్న ప్రజలు**
**-కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కరువు తెచ్చింది**
**-ఇందిరమ్మ ఇళ్ల పేరుతో మభ్యపెడుతున్న నాయకులు**
**-అనర్హులకు పెద్దపీట వేస్తూ కాలయాపన**
**-బిఆర్ఎస్ శ్రేణులారా తగ్గేదేలే**
**-సైనికులై సమిష్టిగా పనిచేయాలి**
**-ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఇంచార్జీ జంపాల ఆంజనేయులు**



పాలకుర్తి / జూన్ 27 / మనం న్యూస్ ప్రతినిధి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామానికి గులాబీ జెండా ఎగరవేస్తామని లక్ష్మీ నారాయణ పురం గ్రామ పార్టీ ఎన్నికల ఇంచార్జీ జంపాల ఆంజనేయులు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం పాలకుర్తి మండలంలోని లక్ష్మీనారాయణ పురం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గుండెవేని శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమలు కాని హామీలతో మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ వచ్చి తెలంగాణకు కరువు తెచ్చిందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాలయాపన చేస్తూ నిరుపేదలైన అర్హులకు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇవ్వడం సిగ్గుచేటని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను గ్రామ గ్రామాన ప్రజలు వ్యతిరేకిస్తున్నారని ఆరోపించారు. గులాబీ సైనికులు ప్రలోభాలకు తలొగ్గకుండా సమిష్టి బాధ్యతతో సైనికులుగా పార్టీ గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంపిటిసిల క్లస్టర్ ఇంచార్జీ కళింగరావు, చెన్నూరు ఇంచార్జీ పాపారావు, పాలకుర్తి ఎఫ్ఎస్సీఎస్ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, పార్టీ మండల నాయకులు గిలకత్తుల శంకరయ్య, పోగు వాసుదేవ్, మాసిరెడ్డి మాధవరెడ్డి, మల్యాల పరశురాములు, గిలకత్తుల అశోక్, బండిపెల్లి సోమనర్సయ్య (కెసిఆర్)పడిషే అశోక్, గుండె బిక్షపతి, లోడంగి అనిల్, తూడి రంజాన్, బండిపెల్లి ఆంజనేయులు, బక్కగట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.